క్లుప్తంగా

తానూరు విద్యార్థికి సీఎం బహుమతి



అమన్‌కు ల్యాప్‌టాప్ ఇస్తున్న సీఎం

తానూరు: మండల కేంద్రానికి చెందిన జంజారే అమన్ ఇటీవల మద్రాస్ ఐఐటీ(సివిల్ ఇంజినీరింగ్)లో సీటు సాధించాడు. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్ చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యూ కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అమన్‌కు ల్యాప్‌టాప్ అందించినట్లు అమన్ కుటుంబసభ్యులు తెలిపారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ



కేడెట్లతో ఎన్‌సీసీ అధికారులు

మామడ: ఎన్‌సీసీలో చేరిన విద్యార్థులకు క్రమశిక్షణ అలవడి శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని ఆదిలాబాద్ 32టీ బెటాలియన్ ఎన్‌సీసీ నాయబ్ సుబేదార్ జగదీప్‌సింగ్ అన్నారు. శనివారం మండలంలోని పొన్కల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ కేడెట్లతో పరేడ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుధాల శిక్షణ, మ్యాప్‌రీడింగ్, ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్షలకు సన్నద్ధత గురించి వివరించారు. కార్యక్రమంలో హవల్దార్ అశోక్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్ కుమార్, ఎన్‌సీసీ అధికారి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



వంటను పరిశీలిస్తున్న ఎస్సై అశోక్

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే తీరును శనివారం ఎస్సై అశోక్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రధానోపాధ్యాయులు సుభాష్, టీచర్ నారాయణ్, ఏఎస్సై దిగంబర్ ఉన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

లక్ష్మణచాంద: పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారని ఎస్సై సుమలత పేర్కొన్నారు. శనివారం లక్ష్మణచాంద కేజీబీవీని ఎస్సై సందర్శించి మాట్లాడారు. ఈసందర్భంగా పలు అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ఏఎస్సై నారాయణరెడ్డి, పీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ కోసమే సెల్లార్లు

నిర్మల్‌టౌన్: పట్టణంలోని దుకాణ కాంప్లెక్స్‌లలో ఉన్న సెల్లార్లను అద్దెకు ఇవ్వకుండా.. వాటిని పార్కింగ్ కోసమే వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖామర్ అహ్మద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా కాంప్లెక్స్‌దారులు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

సోన్: మండల కేంద్రంలో శనివారం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బుర్రి సతీశ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు చేస్తున్న కుట్రలను.. మాదిగ బిడ్డలు తిప్పి కొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ సోన్ మండలాధ్యక్షుడిగా తొండకూరి సాయన్న, మండల అధికార ప్రతినిధులు గుడిసె శ్రీనివాస్, గడచంద్ర రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్మూర్ నవీన్, కార్యదర్శిగా గుడిసె భూమన్న ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దాస ప్రభు, సాయన్న తదితరులు పాల్గొన్నారు..

‘బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి’

ఖానాపూర్: బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధినే.. కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేస్తున్నట్లు చూపుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజగంగన్న అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు.. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గజేందర్, రాజు, శ్రావణ్, అర్షద్, షఫి, మహిపాల్, తిరుమలేశ్, వంశీ తదితరులు ఉన్నారు.

వసతిగృహాల్లో కొత్త మెనూ..

- ప్రారంభించిన పాలకులు, ఉన్నతాధికారులు
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచన



నిర్మల్‌లోని రామ్‌నగర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో భోజన మంత్రం పఠిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులు, విద్యార్థులు

నిర్మల్‌రూరల్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలు పెంచి కొత్త మెనూ విధానం తీసుకొచ్చిందని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని రాంనగర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో కొత్త మెనూను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇందులో గిరిజన సంక్షేమశాఖ అభివృద్ధి జిల్లా అధికారి అంబాజీ, నాయకులు రఘువీర్, హెచ్‌ఎం గజ్జారం తదితరులు ఉన్నారు.

సోఫీనగర్ గురుకుల పాఠశాలలో అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి, డీఈఓ రామారావు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ నూతన మెనూను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ డానియల్, సీఐ ప్రభాకర్‌రెడ్డి, పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, ఎస్‌ఓలు వెంకటరమణ, రాజేశ్వర్, నరసయ్య, కరుణ, ప్రవీణ్‌కుమార్, లింబాద్రి, డీఎస్‌ఓ వినోద్‌కుమార్, డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ గంగాధర్ పాల్గొన్నారు.

భైంసాటౌన్: ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో శనివారం విద్యార్థులకు న్యూ కామన్ డైట్ మెనూను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వం ఇటీవల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందే. భైంసాలోని రాహుల్‌నగర్ ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెనూ ప్రారంభోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కిచెన్, వంట సామగ్రి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

భైంసా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్.. మైనార్టీ గురుకులంలో ఏఎస్పీ అవినాష్‌కుమార్ మెనూ ప్రారంభించారు.

భైంసాటౌన్: పట్టణంలోని బీసీ వసతిగృహం (బాలుర)లో పౌరసరఫరాలశాఖ డీఎం గోపాల్ నూతన డైట్ మెనూ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలను శనివారం ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, ఎస్సై శ్రీకాంత్, సారంగపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ నూతన మెనూను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.

కడెం: మండలకేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడీ శంకర్, ఎస్టీ వసతిగృహంలో ఎంపీడీవో అరుణ, మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గురుకులంలో సీఐ సైదారావు, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి కామన్ మెనూను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఏయూపీఎస్ హెచ్‌ఎం కిషన్, వార్డెన్ రాంజీ, ఉపాధ్యాయులు ఎనుగంటి శ్రీనివాస్, అనిల్, స్వరూప, పోషకులు ఉన్నారు.

సోన్: మండలకేంద్రంలోని బీసీ వసతిగృహం (బాలుర)లో సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి రాజేశ్వర్‌గౌడ్, లెఫ్ట్ పోచంపాడు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో తహసీల్దార్ మల్లేశ్ మెనూ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి, శ్రీనివాస్, శ్వేత, హారిక, వార్డెన్ సృజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుంటాల: మండలకేంద్రంలోని బీసీ వసతి గృహంలో నూతన డైట్ మెనూను డీఎల్పీవో సుదర్శన్ ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం సిరిపెల్లి లక్ష్మణ్, హెచ్‌డబ్ల్యూవో నాగేష్, ఉపాధ్యాయులు ధర్మాజీ, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని.. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని సోన్ సీఐ నవీన్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని రాచాపూర్ మహాత్మ జ్యోతిబా పూలే గురుకులంలో మెనూను ప్రారంభించారు. నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి గోపిచంద్, ప్రిన్సిపాల్ రాజు, మామడ ఎస్సై సందీప్, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

ఖానాపూర్: పట్టణంలోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకాధికారి, ఏడీఏ సుజాత, హెచ్‌ఎం ఎంఏ గఫార్ నూతన మెనూను ఆవిష్కరించారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీ ఎంజేపీ బాలురలో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్ మెనూను ఆవిష్కరించారు. దయానంద్, రమేశ్, తిలక్‌రావు, శేషాద్రి, లక్ష్మీపతిగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శివకుమార్ మెనునూ ప్రారంభించారు. జ్యోతిభాపూలే పాఠశాలలో ప్రత్యేకాధికారి రచన, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో రమణరెడ్డిలు కొత్త మెనునూ ప్రారంభించారు.

15రోజులకోసారి తనిఖీ చేయాలి

లోకేశ్వరం: మండలకేంద్రంలోని బీసీ, ఎస్సీ వసతిగహాల్లో న్యూ కామన్ మెనూను అదనపు కలెక్టరు కిశోర్‌కుమార్ ప్రారంభించారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. వసతిగృహాలను 15రోజులకోసారి తనిఖీ చేయాలని తహసీల్దార్ మోతీరాంకు సూచించారు. ఎస్సై అశోక్, వార్డెన్ శ్రీహరి ఉన్నారు.



భైంసాటౌన్: మైనార్టీ గురుకులం వద్ద ఏఎస్పీ అవినాష్‌కుమార్, అధికారులు



ఖానాపూర్ ఎంజేపీలో..



భైంసాటౌన్: వంటశాల పరిశీలిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ సోఫీనగర్ గురుకులంలో మెనూ ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి



కడెంలో మెనూ ప్రారంభిస్తున్న ఏడీ శంకర్



సోన్ బీసీ వసతి గృహంలో మెనూ ప్రారంభించిన జిల్లా అధికారి రాజేశ్వర్ గౌడ్



సారంగపూర్: స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో భోజనం చేస్తున్న ఏఎంసీ చైర్మన్, అధికారులు



లోకేశ్వరంలోని బీసీ వసతిగృహంలో సరుకులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

‘కాంగ్రెస్‌తో అన్నివర్గాల సంక్షేమం’

భైంసాటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్‌రావు పటేల్ అన్నారు. పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో 25 మంది లబ్ధిదారులకు రూ.10.64లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ భోజారాం పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, బంక బాబు, బషీర్, జేడీ రాం పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న నారాయణ్‌రావు పటేల్

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో ఇటీవల పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే రామారావుపటేల్ పరామర్శించారు. గత రెండు నెలల్లో 12 మంది వివిధ కారణాలతో మృతిచెందారు. అండగా ఉంటానని.. అధైర్యపడొద్దని ఓదార్చారు. ఆయన వెంట బీజేపీ నాయకులు సోలంకి భీంరావ్, వెంగల్‌రావ్, బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా కోఆర్డినేటర్ సిరం సుష్మారెడ్డి, ఎల్లప్ప, కిష్టన్న, చంద్రకాంత్ పటేల్, భోజరాం పటేల్, పోల్కం సాయి, రాము, గంగాధర్, గణపతి, పోతయ్య, రవి, గంగారాం, శారద తదితరులు పాల్గొన్నారు.

108 వాహనం ఏర్పాటుకు వినతి

కుంటాల: మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకుడు జక్కుల గజేందర్.. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు విన్నవించారు. శనివారం ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. అంబులెన్స్ ఏర్పాటుతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు తక్షణం వైద్యం అందుతుందని తెలుపగా.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప పూజలు



ముధోల్‌లో పడిపూజకు హాజరైన భక్తులు



ముధోల్‌లో పూజలు చేస్తున్న చంద్రమౌళి వెంకటేశ్ శర్మ



ఖానాపూర్‌లో స్వామివారి స్నాన ఘట్టం

ఖానాపూర్: పట్టణంలో అయ్యప్ప ఆరట్టు మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి గోదావరి వరకు ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఉత్తర వాహిని గౌతమి గోదావరి నదీ తీరంలో గురుస్వామి పాపారావు, అర్చకులు నితీశ్, విజయ్ స్వామివారికి స్నాన ఘట్టం చేపట్టారు. కార్యక్రమంలో రాథోడ్ లత–రాము నాయక్, అడిదెల రాజన్న తదితరులున్నారు.

ముధోల్: మండలకేంద్రంలో శ్రీపశుపతి ఆలయ ఆవరణలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేశ్‌శర్మ చేతుల మీదుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. 18వసారి దీక్ష తీసుకున్న నారికేళ స్వామి, వరగంటి వినయ్, రోళ్ల బాలాజీలను సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు పోతన్నయాదవ్, అనిల్‌స్వామి, దత్తు, దుర్గ, మధు, పండరి, గోపాల్, అనిల్‌యాదవ్, ప్రవీణ్‌దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్‌లు పంపిణీ



నోట్‌బుక్‌లు అందుకున్న విద్యార్థులతో క్లబ్ సభ్యులు

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్మల్ లయన్స్‌క్లబ్ వారియర్స్ ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆడే మోహన్, క్లబ్ నిర్మల్ వారియర్స్ అధ్యక్షుడు గాంధారి విజయ భాస్కర్, సెక్రటరీ సుమిత్ జునేజ, కోశాధికారి సంతోష్, ఉపాధ్యాయులు గంగ సురేశ్, పోశెట్టి, విద్యార్థులు పాల్గొన్నారు.

మోసపోతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ నైలు

కుంటాల: సైబర్ మోసాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని భైంసారూరల్ సీఐ నైలు పేర్కొన్నారు. శనివారం కుంటాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో భోజనం చేశారు. ఎస్సై భాస్కరాచారి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి



నిర్మల్‌టౌన్: పల్లకిసేవలో భక్తులు



భైంసాటౌన్ : వేడుకల్లో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్(జి): మండలంలోని తిమ్మాపూర్ (జి)లోని దత్తాత్రేయస్వామి ఆలయంలో శనివారం దత్త జయంతిని వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా దత్తాత్రేయ దీక్షాపరులు స్వామివారి పల్లకిసేవ, అన్నదానం చేశారు. నిర్వహించారు. వీడీసీ సభ్యులు భీమేశ్, మహిపాల్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, చిన్నభూమయ్య, చిన్నయ్య, సాయన్న, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని మంజులాపూర్ కాలనీ సాయిబాబా ఆలయం నుంచి శనివారం సాయి పల్లకిసేవ నిర్వహించారు. ఆదివారం నిర్వహించే దత్త జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గండి రామన్న సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిపల్లకి సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కర్రోళ్ల శంకర్ యాదవ్, వెల్మ గంగారెడ్డి, రాజన్న, గంగమల్లు, రవి, శివ, లక్ష్మి పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ సాయిబాబా ఆలయంలో శనివారం వీడీసీ ఆధ్వర్యంలో వీధుల గుండా సాయి పల్లకిసేవ ఊరేగింపు నిర్వహించారు. డీడీసీ చైర్మన్ రాజేశ్వర్, కోశాధికారి గంగాధర్ మాట్లాడుతూ ఆదివారం పంచామృతాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. అర్చకులు నీలేష్‌కుమార్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని బాగుబాయి గుట్టపై సాయిబాబా ఆలయంలో దత్త జయంతి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఊయల సేవ, పూజలు జరిపించారు.

ముగిసిన సంకీర్తన

కుంటాల: మండలంలోని కల్లూరు శ్రీ దత్త వెంకటసాయి బాబా ఆలయంలో అఖండ సాయినామ సప్తాహం, సంకీర్తనలు ఆలపించడం, పారాయణంలు ముగిశాయి. సాయంత్రం ప్రదోషకాల పూజ, నీరాజనం మంత్రపుష్పం, ప్రసాద వితరణ, రాత్రి శ్రీ దత్తాత్రేయ స్వామి మహాపూజ, శ్రీ గంగాధరగిరి మహారాజ్ కారేగాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏర్పాట్లను భైంసారూరల్ సీఐ నైలు, ఎస్సై భాస్కరాచారి పరిశీలించారు.

‘బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి’

సోన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వి.సత్యనారాయణ గౌడ్.. కార్యకర్తలకు సూచించారు. శనివారం మండలంలోని సిద్దులకుంట, జాఫ్రపూర్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోలింగ్ బూత్ కమిటీల సమావేశంలో కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసిమ్మె రాజు, మాజీ సర్పంచ్ మైపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి చేయూత

ముధోల్: మండలకేంద్రంలోని అంబేడ్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రమాబాయి మహిళా సంఘం సభ్యులు తమ వంతుగా రూ.24,320 అందించి అండగా నిలిచారు. మహిళా సంఘం వారు సాయం అందించేందుకు ముందుకు రా వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

డీసీసీ అధ్యక్షుడి పరామర్శ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఇటీవల మారుపాక నరసయ్య, పాషా బాయ్ మృతిచెందగా బాధిత కుటుంబాలను శనివారం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ, పలువురు నాయకులు గాజుల రవి, కొట్టే శేఖర్, మొయినుద్దీన్, సిరాజుద్దీన్, సమ్మెట రవి, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

దిమ్మదుర్తిలో

మామడ: మండలంలోని దిమ్మదుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అన్నపురం నర్సాగౌడ్ మృతి చెందగా.. బాధిత కుటుంబసభ్యులను డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పరామర్శించారు. శేఖర్, రవికుమార్, రత్నయ్య, లక్ష్మణ్, రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.